క్లుప్తంగా

కోటగిరి హెచ్‌ఎం, ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: కోటగిరి ప్రభుత్వ హైస్కూల్లో పనిచేస్తున్న మండల విద్యాశాఖ అధికారి, హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని డీఈవో కార్యాలయంలో పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యాసంస్థలలో లౌకిక విలువలు కాపాడాలని, మత సంఘాల జోక్యాన్ని నివారించాలన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల తనిఖీ



జక్రాన్‌పల్లి: మండలంలోని పుప్పాలపల్లి, మనోహరాబాద్‌లో అవెన్యూ ప్లాంటేషన్, మన ఊరు–మన బడి సహా పలు అభివృద్ధి పనులను మంగళవారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ పరిశీలించారు. మొక్కల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అవెన్యూ ప్లాంటేషన్‌పై పలు సూచనలు చేశారు. ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఏపీవో రవి, ఎంఈవో శ్రీనివాస్‌ఉన్నారు.

వాహనాలకు పాసుల జారీ



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వాహనాల పార్కింగ్‌కు పాస్‌లు జారీచేస్తున్నారు. ఆస్పత్రి సెక్యూరిటీ విభాగం సిబ్బంది ఆస్పత్రికి వచ్చే బైక్‌లు, ఆటోలకు పాస్‌లు జారీ చేస్తూ చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి బైక్ పార్కింగ్ చేశాక వాహనం యజమానికి పాస్ ఇస్తున్నారు. తిరిగి ఆస్పత్రి నుంచి బయటకు వెళ్లే సమయంలో పాస్ ఉంటేనే వాహనాన్ని బయటకు పంపుతున్నారు. దీనివల్ల ఆస్పత్రి నుంచి బైక్‌లు చోరీకి గురయ్యే అవకాశం లేదు. సెక్యూరిటీ సిబ్బంది తీసుకున్న చర్యలకు బైక్‌ల యజమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బాధ్యులను కఠినంగా శిక్షించాలి



సుభాష్‌నగర్: కోటగిరి జెడ్పీహెచ్‌ఎస్ తెలుగు ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై ఇటీవల దాడి చేసి అవమానించిన బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మతం ముసుగులో చెలరేగిపోతున్న అరాచక శక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం ఆకుండా చూడాలని డిమాండ్‌చేశారు. టీఎస్ యూటీఎఫ్, టీపీటీఎఫ్, డీటీఎఫ్, ఎస్‌సీఎస్‌టీయూఎస్ సంఘ నాయకులు సత్యానంద్, సత్యనారాయణ, రాజన్న, సుదం, శంతన్, గంగాధర్, మల్లేష్ పాల్గొన్నారు.

'నవ్య భారతి'లో స్పోర్ట్స్ మీట్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని నవ్య భారతి పాఠశాలలో మంగళవారం అంతర్ పాఠశాల స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. పోటీల్లో నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాలలో మార్చ్ ఫస్ట్ నిర్వహించి, జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో పాల్గొన్న క్రీడాకారులతో ఒలంపిక్‌తో టార్చ్ ర్యాలీని నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ప్రిన్సిపల్ క్యాతం సంతోష్ కుమార్, క్యాతం శ్రీదేవి పోటీలను ప్రారంభించారు. ఫుట్‌బాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, ఖోఖో, డైనోసార్ వాక్, కన్‌స్ట్రక్షన్ ఆఫ్ బాడీ పార్ట్స్ వంటి క్రీడలు నిర్వహించారు. విజేతలకు మెడల్స్ అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు సైతం మ్యూజికల్ చైర్, సాక్రేజ్ కబడ్డీ క్రీడలు నిర్వహించారు. హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపాల్ సరిత ఉన్నారు.

ఆయిల్ పాం పంటల పరిశీలన

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామంలో రైతు కొట్టాల నరేష్ అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్ పాం పంట క్షేత్రాన్ని మంగళవారం ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి, మండల ప్రజాప్రతినిధులు, రైతులు సందర్శించారు. ఏవో ప్రవీణ్ కుమార్, సర్పంచులు వెంకటేష్, ఆర్మూర్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పార్కులతో మానసిక ప్రశాంతత

- మేయర్ దండు నీతూకిరణ్
- నగరంలో అభివృద్ధి పనుల పరిశీలన



పార్కులో పనులను పరిశీలిస్తున్న మేయర్ నీతూకిరణ్, అధికారులు

నిజామాబాద్‌నాగారం: ప్రజలకు మానసిక ప్రశాంతత, ఆహ్లాదకరమైన వాతావరణానికి పార్కులు ఎంతగానో ఉపయోగపడుతాయని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూకిరణ్ తెలిపారు. నగరంలోని 6వ డివిజన్ న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో చేపడుతున్న యాదాద్రి మోడల్ పార్క్ పనులను, 25వ డివిజన్ కోటగల్లిలోని పట్టణ ప్రకతి వనాలలో జరుగుతున్న పనులను మంగళవారం మేయర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి డివిజన్‌కు ఒక పార్క్ ఉండేవిధంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు సెలవు రోజులలో, ప్రతిరోజు ఉదయం సాయంత్రం పార్కులలో కాసేపు సమయాన్ని గడిపే విధంగా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. చిన్న పిల్లలకు ప్రతి పార్కులో అట వస్తువులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్పొరేటర్లు ఉమారాణి, శ్రీనివాస్, ధర్మపురి, మున్సిపల్ ఇంజినీర్ ఇనాయత్ కరీం, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయండి



ధర్పల్లిలో బూత్ కమిటీలకు నియామక పత్రాలు అందిస్తున్న మండల ప్రజాప్రతినిధులు

ధర్పల్లి: క్షేత్రస్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడి లాగా కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అన్నారు. మండలంలోని కేసారం, మైలారం, చల్లగరిగే, ధనంబండ తండా, రేకులపల్లి, దుబ్బాక్ గ్రామాల్లో మంగళవారం బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను నియమించారు. నియామక పత్రాలను ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డితో కలిసి ఆయన సభ్యులకు అందజేశారు. వైస్ ఎంపీపీ నవీన్ రెడ్డి, హనుమంతురెడ్డి, రాజ్‌పాల్, చిన్నారెడ్డి, కోతిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండలంలోని మైలారం గ్రామంలో బీఆర్‌ఎస్ బూత్ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, రాజేందర్, ఎంపీటీసీ సతీష్, సత్యానంద్, హరీష్, రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

'పశుసంవర్ధక శాఖ'అసోసియేషన్..



ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నూతనంగా ఏర్పడిన తెలంగాణ పశు సంవర్ధక శాఖ మినిస్టీరియల్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లాకు చెందిన సీనియర్ అసిస్టెంట్ బి లక్ష్మణ్ రావుకు చోటు లభించింది. రాష్ట్ర కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్ రావుకు మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు, మినిస్టీరియల్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

పనుల్లో నిర్లక్ష్యం వహించొద్దు



సింగంపల్లిలో పనులను పరిశీలిస్తున్న అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని పలు పాఠశాలల్లో కొనసాగుతున్న మన బడి – మన ఊరు పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దని మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ్‌కుమార్ సూచించారు. మండలంలోని సింగంపల్లి, చిన్నాపూర్ గ్రామాల్లో మంగళవారం ఆయన మన ఊరు–మన బడి, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు, టీఏ, ఎఫ్ఏలు మేట్లతో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. సంక్రాంతి నాటికి మండలంలో రెండు పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారన్నారు. హరితహారం పథకానికి సంబంధించి మొక్కల పెంపకంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు ఉంటాయని, తెలంగాణ క్రీడా ప్రాంగణాల పనుల్లో వేగం పెంచాలని తెలిపారు. రోజువారీ పనుల నివేదికను ఉన్నతాధికారులకు అందజేయాలని ఆదేశించారు. ఎంపీడీవో లింగం, ఎంపీవో ఇక్బాల్, ఏపీవో సునీత, సిబ్బంది ఉన్నారు.

సమాచారం

నేడు సిరికొండ మండల సమావేశం

సిరికొండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మాలావత్ సంగీతరాజేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను తీసుకొని సకాలంలో సమావేశానికి రావాలని కోరారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.

ముగిసిన సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరం





జిల్లా సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ జట్టుతో అధికారులు.. జిల్లా జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ జట్టుతో..

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల క్రీడామైదానంలో గత పది రోజులుగా జిల్లా సీనియర్ మహిళల సాఫ్ట్‌బాల్ జట్టుకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ శ్రీనివాసరావు, గౌరవ అతిథిగా డిచ్‌పల్లి ఎస్సైగణేష్ హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈ నెల 11నుంచి 13వరకు జరుగనున్న 8వ రాష్ట్ర సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. నిజామాబాద్ జిల్లా సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో రాణించడంపై ఎస్సై గణేష్ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోదావరి, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు విప్రభాకర్‌రెడ్డి, గంగామోహన్, మల్లేష్‌గౌడ్, లత, రంజిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం..

డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల క్రీడామైదానంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న జిల్లా జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ బాలికల శిక్షణ శిబిరం మంగళవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సై లింబాద్రి తన వంతు సహకారంగా క్రీడాకారినులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ నెల 12 నుంచి 14వరకు ఖమ్మం జిల్లా బోనకల్లులో జరిగే 67వ రాష్ట్రస్థాయి జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చూపి విజేతగా నిలవాలని కోరారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిషన్, రీజినల్ స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ నీరజ, శ్యామ్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో క్రీడలు వర్ధిల్లుతున్నాయి

- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ(శాట్స్) చైర్మన్ ఆంజనేయులు గౌడ్
- నగరంలో కేసీఆర్ కబడ్డీ టోర్నీ ప్రారంభం



మాట్లాడుతున్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులుగౌడ్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


నిజామాబాద్‌నాగారం: రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలు, 12వేల గ్రామాల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేశామని, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు ప్రోత్సాహకాన్ని రూ. 25లక్షల నుంచి రూ. 2కోట్లకు నగదు పెంచామని దీంతో రాష్ట్రంలో క్రీడలు వర్ధిల్లుతున్నాయని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ (శాట్స్) చైర్మన్ అంజనేయులు గౌడ్ తెలిపారు. నగరంలోని కలెక్టరేట్ మైదానంలో మంగళవారం రాత్రి కేసీఆర్ కప్ కబడ్డీ టోర్నీ ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఉద్యోగాల్లో రెండు శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లు కల్పిస్తున్న ఏకైకా రాష్ట్రం తెలంగాణ అన్నారు. గతంలో నిజామాబాద్‌కు వస్తే అంకాపూర్ చికెన్ గుర్తుకువచ్చేదని, ఇప్పుడు క్రీడాబాద్‌గా మార్చారని తెలిపారు. రాష్ట్రం గర్వపడే క్రీడాకారులను జిల్లా తయారు చేసిందన్నారు. ఇదే వారసత్వాన్ని క్రీడాకారులు నిలబెట్టాలన్నారు. 8 ఏళ్లలో అన్ని రంగాలను కేసీఆర్ గుండెకు హత్తుకున్నారని, జల రంగాన్ని సిరుల రంగంలో మార్చార ని, అందుకే ఆటలు పాటలు వర్ధిల్లుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని, క్రీడాకారులు గెలిచిన, ఓడిన ఆటను క్రీడా స్ఫూర్తిగా తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు పేర్కొన్నారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి టోర్నీ ప్రారంభించారు. ఉదయం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి రమణారావు, ప్రధాన కార్యదర్శి ఏటీఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కబడ్డీ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్‌సాగర్, మేయర్ దండు నీతూకిరణ్, మహిళ కమీషన్ సభ్యులు సూదంలక్ష్మీ, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాంకిషన్‌రావు, నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రెడ్కోచైర్మన్ ఎస్‌ఏ అలీం, డీవైఎస్‌ఓ ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

చెరువు కట్ట పరిశీలన

ఇందల్వాయి: నల్లవెల్లి గ్రామంలో దెబ్బతిన్న మీది చెరువు కట్టను ఇరిగేషన్ డీఈ ప్రేమ్‌కుమార్, ఏఈ మాధురి మంగళవారం పరిశీలించారు. మరమ్మతు పనులు, అవసరమైన నిధుల గురించి ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు అధికారులు తెలిపారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




నిజామాబాద్‌నాగారం: జెడ్పీ కార్యాలయంలో మంగళవారం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, ఉపాధ్యక్షుడు భోజారావు, కార్యవర్గసభ్యులున్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని దుబ్బ రోడ్డులోగల సార్వజనిక్ స్మశాన వాటికలో మంగళవారం ఓ అనాథ శవానికి 4వ టాణ ఎస్సై సందీప్ అనుమతితో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అంత్యక్రియలను నిర్వహించారు.సంస్థ అధ్యక్షుడు సాయిబాబు, సభ్యులు ఉన్నారు.

క్రీడాకారుడికి చేయూత



ఇందల్వాయి: ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో ప్రతిభ చూపి వెంగల్‌పాడ్ గ్రామానికి చెందిన లావుడ్య అరవింద్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెలలో తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులో జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు అరవింద్‌కు ఆర్థిక స్తోమత లేకపోవడంతో జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ మంగళవారం అరవింద్‌కు రూ.16వేల నగదు సాయంతోపాటు క్రీడా దుస్తులు, సామగ్రిని అందించారు.

ఘనంగా విశ్వ హిందీ దివస్

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం విశ్వ హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు హిందీ భాషలో కథలు చెప్పే పోటీలు, పాటల పోటీలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందచేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

పాఠశాలకు క్రీడాసామగ్రి వితరణ

డిచ్‌పల్లి: పారిశ్రామికవేత్త, వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ అధినేత ఏనుగు దయానంద రెడ్డి మంగళవారం డిచ్‌పల్లి మండలం మిట్టాపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు క్రీడాదుస్తులు, క్రీడాపరికరాలను అందజేసినట్లు హెచ్‌ఎం రాఘవేందర్ తెలిపారు.సర్పంచ్ తేలు గణేష్, ఎంపీటీసీ బాల గంగాధర్, ఉపసర్పంచ్ సరస్వతి కిషన్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు–2'ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో చందర్‌నాయక్

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న కంటివెలుగు–2 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి, డీఆర్‌డీవో చందర్‌నాయక్ సూచించారు. మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు కంటివెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించి, అవసరమైన వారు కంటి పరీక్షలు చేయించుకునేలా చూడాలన్నారు. హరితహారంలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో క్రీడాప్రాంగణం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మన ఊరు– మన బడి పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని సూచించారు. ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు, ఎంపీవో నిట్టు కిషన్‌రావు, ఏపీవో సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనుల పరిశీలన

డిచ్‌పల్లి మండలంలోని దేవనగర్ క్యాంప్ గ్రామ పంచాయతీ పరిధిలో పల్లె ప్రగతి పనులను డీఆర్‌డీవో చందర్‌నాయక్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటేందుకు ఇప్పటి నుంచే మొక్కలను సిద్ధం చేయాలని ఆయన సూచించారు.

పెన్షన్లు, జీతాలు సకాలంలో ఇవ్వండి



మాట్లాడుతున్న పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు, ఉద్యోగులకు సకాలంలో పెన్షన్లు, జీతాలు ఇవ్వాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్– రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం నగరంలోని అసోసియేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. 10వ తేదీ వచ్చినా.. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు, ఉద్యోగులకు పెన్షన్ గానీ, జీతాలు కానీ ఇంతవరకు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సర కాలంగా ఇదేవిధంగా ఆలస్యం అవుతున్నాయన్నారు. దీంతో బ్యాంకులలో లోన్లకు అదనపు చార్జీలు భరిస్తున్నామన్నారు. ఇంటి అద్దెలు, వైద్యానికి, నెలసరి మందులకు, ఇతర ఖర్చులకు ఎంతో ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, నాయకులు దత్తాద్రిరావు, సుదర్శన్ రాజు, ముత్తారం నరసింహస్వామి, ప్రసాద్ రావు ,భోజరావు, హనుమాన్లు పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయాలి



ప్రకృతివనాన్ని పరిశీలిస్తున్న డీసీవో సింహాచలం

సిరికొండ: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా సహకార శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి సింహాచలం అన్నారు. లొంక అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బృహత్ ప్రకృతి వనాన్ని, పెద్దవాల్గోట్, సిరికొండ పాఠశాలల్లో మన ఊరు–మన బడి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నాణ్యతతో పనులను త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సర్పంచ్ రాజారెడ్డి, ఏపీవో పోశెట్టి ఉన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా సంకష్టహర చతుర్థి



నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని పలు గణపతి ఆలయాలు మంగళవారం సంకష్టహర చతుర్థి సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి. ఈసందర్భంగా భక్తులు వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పక్కన గల శుభం కరోతి కల్యాణ గణపతి ఆలయంలో హంపీ పీఠాధిపతి విరూపాక్ష స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రఘునాథ చెరువు మినీ ట్యాంక్‌బండ్‌పై గల మహాగణపతి ఆలయంలో స్వామి వారికి ఉదయం పంచామృతాభిషేకం, గరికపూజ, సింధూర సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

బాలల హక్కులపై అవగాహన



సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయరాణి మాట్లాడుతూ.. గ్రామాల్లో బాల కార్మికులు లేకుండా చూడాలని తెలిపారు. బాల్య వివాహలు జరగకుండా చూడాలన్నారు. బాలల హక్కులను వివరించారు. అనంతరం బాలల హక్కుల పరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. సర్పంచ్ క్యాతం పద్మశివారెడ్డి, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,400	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,985	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	70	90	గాజరుగడ్డ	25	30
బీరకాయ	60	80	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	25	40	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	50
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	220
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్–1–తెగింపు–తెలుగు 11.00 1.55 4.45 7.35 10.25
స్క్రీన్–2––ధమాకా–తెలుగు –1.15 4.05
అవతార–తెలుగు 3డీ –6.45 10.25
స్క్రీన్–3– ధమాకా(తెలుగు)–7.15 10.15
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1–తెగింపు–తెలుగు –10.00 1.10 4.20 7.30 10.40
స్క్రీన్–2–అవతార్(3డీ)–తెలుగు–10.10 2.10 6.10 10.10
స్క్రీన్–3–18 పేజీలు–తెలుగు–10.40 1.40
ధమారా–తెలుగు–4.40 10.40
18 పేజీలు–తెలుగు –7.40
స్క్రీన్–4– ఒక్కడు –తెలుగు –11.50 6.40 10.20, వేద్–(మరాఠీ)–3.30
దేవి ధమాకా
నటరాజ్ తెగింపు
లలితామహల్ ఒక్కడు
శ్రీదేవి ఎఫ్ఎం–2 డబుల్‌మస్తీ
విజయ్ 18 పేజీలు–తెలుగు